పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి



చందానగర్ సర్కిల్ ఈఈకి వినతి పత్రం అందజేస్తున్న పూజితగౌడ్, జగదీశ్వర్‌గౌడ్

హఫీజ్‌పేట్: మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం చందానగర్ సర్కిల్ 21 కార్యాలయంలో ఈఈ, డీఈలను హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజితగౌడ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

మంచి చేయాలనే ఆలోచన అభినందనీయం

బాలానగర్: సేవా దృక్పథంతో సమాజానికి మంచి చేయాలనే ఆలోచన అభినందనీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి దివంగత పాండు ముదిరాజ్ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి శకుంతల, తనయుడు నర్సింగరావు ఆధ్వర్యంలో ఫతేనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ... డబ్బులు ఎన్ని ఉన్నా సేవా దృక్పథం లేకుంటే వృథా అని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు20 వేల పుస్తకాలు పంపిణీ చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారీ, కె. రమేష్, రాజు, మద్దూరి రాము, మట్టే ప్రసన్న కుమార్, రాజ్‌పటేల్, రమేష్ బాబు, ఎల్. నర్సింగరావు, వెంకటదాస్ తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి కనకదుర్గమ్మ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 2లో ఉన్న శ్రీ కనక దుర్గ శ్రీ సరస్వతిదేవి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 ఆదివారం నుంచి 27వ తేదీ గురువారం వరకు పాంచరాత్ర శాస్త్రానుసారంగా ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. 23వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, శ్రీ విష్వక్సేన ఆరాధన, స్వస్తి వచనము, ఋత్విగ్వరణము, రక్షాబంధనము, అనంతరం తీర్థప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా కురుమయ్యగారి దేవేందర్‌రావు జయంతి



దేవేందర్‌రావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వద్దేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: కురుమయ్యగారి దేవేందర్‌రావు జయంతి వేడుకలు కూకట్‌పల్లి దేవస్థాన్ విల్లాస్ కేడీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వద్దేపల్లి రాజేశ్వరరావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భౌతికంగా ఆయన లేకపోయిన మన హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన కన్న కలలు నిజమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి భజరంగ్‌యూత్ సభ్యులు నవీన్‌రావు, కె.భాస్కర్‌రావు, పి.కాంతారావు, ఆనంద్‌రావు, దుర్గా ప్రసాద్ రావు, భాను, కట్టా శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కాలేజీల్లో తనిఖీలు చేయాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర

గచ్చిబౌలి: విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్న శ్రీ చైతన్య కళాశాలల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. కొండాపూర్‌లో శ్రీ చైతన్య కళాశాల(వాల్మీకి) క్యాంపస్‌ను అనధికారంగా నడిపిస్తూ కలుషిత ఆహారం అందించడంతో అక్కడ 30 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు.

టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ సెక్రటరీగా కర్క నాగరాజు



నియామకపత్రాన్ని అందుకుంటున్న కర్క నాగరాజు

మూసాపేట: మూసాపేట ప్రాంతానికి చెందిన కార్మిక నాయకుడు కర్క నాగరాజును టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాష్‌గౌడ్ శుక్రవారం కర్క నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఆర్.ప్రకాష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని లేబర్‌సెల్‌ను బలోపేతం చేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. లేబర్‌సెల్ జాతీయ చైర్మన్ జి. సంజీవరెడ్డికి, లేబర్‌సెల్ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, హెచ్‌ఏఎల్ ఐఎన్‌టీయూసీ యూనియన్ అధ్యక్షులు ఎండీ సిబ్బతుల్లాహ్, వై. భాస్కర్ రావు, సదా మహేష్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య యోగం



ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలు, సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో యోగాసనాల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రపంచానికి యోగాను అందించిన ఘనత మన భారతదేశానిదని వక్తలు అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసించాలన్నారు. ప్రతిరోజు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండాలని యోగా గురువులు కోరారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం

కుముదినీ దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్, రాందేవ్‌రావ్ హాస్పిటల్‌లో యోగా దినోత్సవంలో వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది





వివేకానంద యోగా కేంద్రంలో యోగా డేలో ఆళ్ల నారోజిరెడ్డి, ఎంఈవీ ప్రసాదరెడ్డి, పాల్గొన్న మహిళలు, పురుషులు





యోగా దినోత్సవంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాధవరం కాంతారావు, వద్దేపల్లి రాజేశ్వరరావు



కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్‌లో జరిగిన యోగా దినోత్సవంలో బీజేపీ కార్యకర్తలు



యోగా గురువులను సన్మానిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు నగేష్, తదితరులు



యోగాసనాలు వేస్తున్న నీలిమ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది



మూసాపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన యోగా డేలో కార్పొరేటర్ మహేందర్, విద్యార్థులు



కూకట్‌పల్లి బిజి బీస్ పాఠశాలలో..



కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ధ్యానం చేస్తున్న ప్రజలు



వివేకానందనగర్ పార్కులో యోగాసనాలు వేస్తున్న సీనియర్ సిటిజన్లు



పంచశీల పాఠశాలలో సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

జేఎన్‌టీయూ హాస్టల్ క్యాంటీన్‌లో

సుచి, శుభ్రత పాటించాలి





క్యాంపస్‌లోని మంజీరా బాలుర వసతి గృహాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర్‌రావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని మంజీరా బాలుర వసతి గృహాన్ని రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, హాస్టల్ వార్డెన్ దర్గాకుమార్, యూనివర్సిటీ పీఆర్‌ఓ డా. ప్రసన్న పరిశీలించారు. వంట పాత్రల శుభ్రత, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. వంట చేసే వారు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. సుమారు 3గంటల పాటు పూర్తిస్థాయిలో పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. టిఫిన్స్ విషయంలో పాటిస్తున్న నియమ, నిబంధనలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు ఆహారం విషయంలో, పరిశుభ్రత విషయంలో ఎలాంటి ఇబ్బంది కలిగినా హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్ దృష్టికి తేవాలన్నారు. బయటి వారు ఎవరూ హాస్టల్‌లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌కు సూచనలు చేశారు.

నీట్ ప్రవేశ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్



నిరసన తెలుపుతున్న బండి రమేష్, కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి: దేశ వ్యాప్తంగా ఇంత పెద్ద వ్యవస్థ ఉండి కేంద్ర ప్రభుత్వం నీట్ ప్రవేశ పరీక్షలు సరిగ్గా నిర్వహించలేకపోవటం సిగ్గు చేటని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శుక్రవారం ధ్వజమెత్తారు. గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా నీట్ ప్రవేశపరీక్ష విధానంలో ఇదే తంతు కొనసాగుతుందని.. ఇది పారదర్శకతకు పాతర వేయడమేనని ఆయన విమర్శించారు. ఈ సంవత్సరం జరిగిన నీట్ ప్రవేశ పరీక్షను తిరిగి నిర్వహించాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గాంధీ భవన్‌లో జరిగిన నిరసన కార్యక్రమానికి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీట్ పరీక్షల నిర్వహణలో, ఫలితాల విడుదల్లో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

అవగాహన సదస్సు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సిద్దార్థ హైస్కూలులో దోమల నివారణలో భాగంగా ఫ్రై డే ..డ్రై డే ప్రోగ్రాం, దోమల వల్ల వ్యాపించే వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటమాలజి సూపర్‌వైజర్ నరసింహులు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిసరాల శుభ్రత అవసరమన్నారు. చెరువులు, మురుగు గుంటల్లో దోమల నివారణ కోసం ఆయిల్‌బాల్స్ వేస్తున్నామన్నారు .పూలకుండీలు, కూలర్లు, నల్లా గుంతలు, సంపులు, బిల్డింగ్‌పై ప్లాస్టిక్ సింటెక్సు, ప్లాస్టిక్ డ్రమ్ములు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు, బకెట్లులో ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగ్యూ జ్వరం, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిద్దార్థ హైస్కూల్ హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ రోడ్డు నెంబర్ 10లో నూతనంగా ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా నాణ్యతతో కూడిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, భూమండ్ల అశోక్, ఇంద్ర, కొడిచర్ల సూరి, భాస్కర్‌రావు, జిమ్ గోపాల్, శీలం రమేష్, వెంకటేశ్వర్ రావు, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రగతినగర్‌లో పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

రేసింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు



మాట్లాడుతున్న మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్

గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లో బైక్, కారు రేసింగ్‌లకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మాదాపూర్ ఏసీపీ సీహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం రాయదుర్గం పీఎస్‌లో బైక్ రేసింగ్‌లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. మైనర్లు బైక్ రేసు చేసినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. బైక్ రేస్‌ల కారణంగా వాహనదారులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, శబ్ద కాలుష్యంతో భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు నాలెడ్జ్ సిటీలోని టీ హబ్ జంక్షన్‌లో రేస్‌లు నిర్వహించిన 89 బైక్‌లు, రెండు కార్లను సీజ్ చేశామని తెలిపారు. 9కేసులలో ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, మరో నలుగురిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. బైక్, కారు రేస్‌లను అరికట్టేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్.వెంకన్న, ఎస్‌ఐలు మన్మదరావు, విజయ్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా

శేరిలింగంపల్లి: ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ శుక్రవారం పేద మహిళలు శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. మియాపూర్ 100,101 సర్వే నెంబర్లలో ఉన్న హెచ్‌ఎండీఏ స్థలంలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు.

హెచ్‌సీయూలో విద్యార్థి సంఘాల ఆందోళన

ఎన్‌టీఏ దిష్టిబొమ్మ దహనం



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రధాన గేటు ముందు శుక్రవారం సాయంత్రం పలు విద్యార్థి సంఘాల సభ్యులు ఆందోళనకు దిగారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టీఏ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళనలో ఏఐటీబీసీఎస్‌ఏ, ఏఎస్‌ఏ, బీఎస్‌ఎఫ్, డీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షను విడిగా నిర్వహించాలని నినాదాలు చేశారు. ఏఐటీబీసీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీలపై పూర్తి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. యూజీసీ నెట్‌ను రద్దు చేసి దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీల్లో పీహెచ్‌డీ ఎగ్జామ్స్ కండక్ట్ చేసేలా ప్రభుత్వం చూడాలని వారు డిమాండ్ చేశారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నానక్‌రాంగూడవాసులు

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. నానక్‌రాంగూడలో ప్రజా సమస్యలపై నిర్వహించిన బస్తీబాటలో ఆయన శుక్రవారం పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, సీసీ రోడ్డు పనులు , ఇతర సమస్యలపై స్థానికులు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీబాటలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సీనియర్ నాయకులు శివసింగ్, మీన్‌లాల్, కైలాష్‌సింగ్, ప్రకాశ్‌సింగ్, మల్లేష్, సంతోష్‌సింగ్, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్ బబ్లూసింగ్, రేష్, మాధవరెడ్డి, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్‌లో పెండింగ్ పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నల్లగండ్ల హుడా, రాయదుర్గం,ఖాజాగూడ, డిఫెన్స్‌కాలనీ, నానక్‌రాంగూడలో డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించాలని, రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను కూడా కలిసి నెలకొన్న సమస్యలపై చర్చించారు.

తెలంగాణ జన హృదయ నేత ప్రొ. జయశంకర్

కూకట్‌పల్లి: తెలంగాణ జాతిపిత, ప్రొ. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనే జీవిత లక్ష్యంగా ఉద్యమ దశ దిశనే మార్చేశారన్నారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి, జాతిని జాగృత పరిచి ప్రజల హృదయ విజేతగా నిలిచిన నేత ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.



పర్వత్‌నగర్ ఆటో స్టాండ్ వద్ద జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు





ప్రొ. జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు, ఉద్యమకారుడు జనగాం సురేష్‌రెడ్డి